క్లుప్తంగా

17 నుంచి ధనుర్మాస పూజలు

కర్నూలు కల్చరల్: నగర శివారులోని సూర్య నారాయణ స్వామి ఆలయంలో ఈనెల 17వ తేదీ నుంచి ధనుర్మాస పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ మేనేజింగ్ ట్రస్టీ శివరామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ధనుర్మాసం ప్రారంభం మొదటి ఆదివారం ధన్వంతరి హోమం, సూర్య హోమం, జనవరి 14వ తేదీ వరకు ఆరోగ్య ప్రదాత సూర్య భగవానునికి ప్రత్యేక పూజలు, హోమాలు జరుగుతాయని పేర్కొన్నారు. 18వ తేదీ సుబ్రహ్మణ్య షష్టిని పురస్కరించుకొని వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామికి అభిషేకాలు, కావడి సేవలు, స్వామివారి కల్యాణోత్సవం జరుగుతాయని తెలిపారు.

జీపీఎస్ ఆర్డర్‌ను వ్యతిరేకించాలి

కర్నూలు(సెంట్రల్) : జేఎన్‌యూలో ప్రశ్నించే హక్కును హరిస్తున్న జీపీఎస్ విధానాన్ని వెనక్కి తీసుకోవాలని పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి కె.భాస్కర్ బుధవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈవిధానం ద్వారా యూనివర్సిటీ క్యాంపస్‌లో 100 మీటర్ల పరిధి వరకు ఎవరూ కూడా పోస్టర్లను అతికించడం, నిరాహార దీక్షలు, రాస్తారోకోలు, ధర్నాలు చేయడానికి వీలుండదన్నారు. అంతేకాక నిబంధనలను ఉల్లంఘిస్తే రూ.20 వేలు జరిమాన విధిస్తామని చెప్పడం అన్యాయమన్నారు.

క్రీడల అభివృద్ధికి సహకారం

కర్నూలు (టౌన్) : క్రీడల అభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని టీజీబీ యూత్ అధ్యక్షుడు టీజీ భ భరత్ అన్నారు. బుధవారం స్థానిక కిడ్స్ వరల్డ్‌లోని రోశయ్య కమ్యూనిటీ హాలులో 6 వ జిల్లా స్థాయి ఉషూ క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. తల్లిదండ్రులు చిన్ననాటి నుంచే తమ పిల్లలను మార్షల్ ఆర్ట్స్ శిక్షణకు పంపించడం మంచి పరిణామమన్నారు. క్రీడల వల్ల క్రమశిక్షణ అలవడుతుందన్నారు. జిల్లా ఉషూ సంఘం కార్యదర్శి టి. శ్రీనివాసులు మాట్లాడుతూ అండర్-12 అండర్-15 అండర్-17 అండర్-18 విభాగాల్లో జిల్లా స్థాయిలో ఉషూ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా చిన్న శ్రీనివాసులు, చిరంజీవులు, సుధాకర్, అమితేశ్వర్ హాసన్, ఖాద్రి వ్యవహరించగా పలువురు క్రీడాసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

రెండోరోజుకు చేరిన అంగన్‌వాడీల సమ్మె



సమ్మెలో పాల్గొన్న అంగన్‌వాడీలు

కర్నూలు(సెంట్రల్) : తమ డిమాండ్ల సాధన కోసం జాయింట్ యాక్షన్ కమిటీ(జేఏసీ) ఆధ్వర్యంలో చేపట్టిన అంగన్‌వాడీల సమ్మె రెండోరోజుకు చేరుకుంది. బుధవారం శ్రీకృష్ణదేవరాయల సర్కిల్‌లో రెండో రోజు సమ్మెను ఏపీ శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ పి.నిర్మల ప్రారంభించారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నబీ రసూల్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కె.అరుణ, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు బతుకన్న, డీసీసీఅధ్యక్షుడు బాబురావు,జనసేననాయకుడు హర్షద్ సమ్మెకు మద్దతు ప్రకటించారు. సీఐటీయూ, ఏఐటీయూసీ నాయకులు ఎం.గోపాల్, చంద్రశేఖర్, రామాంజనేయులు, మునెప్ప తదితరులు పాల్గొన్నారు.

నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ కోతలు

కర్నూలు(రాజ్‌విహార్): నగరంలోని సీ.క్యాప్ సెక్షన్ ప్రాంతాల్లో గురువారం విద్యుత్ కోతలు విధించనున్నట్లు కర్నూలు-2 ఏడీఈ రాజేంద్ర బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీడీ కార్మికుల కాలనీ, కళావతి నగర్, బీటీఆర్ నగర్, వాసవీ నగర్, అరుంధతి నగర్, ఎల్కూరు బంగ్లా, మారుతి నగర్, శ్రీవారి దర్శనం, సెయింట్ జోసెఫ్ కళాశాల తదితర ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. అభివృద్ధి పనులు చేపడుతున్న కారణంగా కోతలు విధిస్తున్నామని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

రేపటి నుంచి ఏఐకేఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశాలు



సుందరయ్య భవన్‌లో అరుణ పతాకాలను సిద్ధం చేస్తున్న దృశ్యం

కర్నూలు(సెంట్రల్) : ఈనెల 15,16,17 తేదీల్లో కర్నూలులో జరిగే ఏఐకేఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశాల నిర్వహణకు ఆహ్వాన సంఘం ఏర్పాట్లను ముమ్మరం చేసింది. ప్రధాన కూడళ్లను అరుణ పతాకాలతో నింపారు. సమావేశాల్లో భాగంగా 15వ తేదీన సుందరయ్య సర్కిల్ నుంచి అంబేడ్కర్ విగ్రహం వరకు ప్రదర్శన. అక్కడే బహిరంగ సభ నిర్వహించనున్నట్లు ఏపీ రైతు సంఘంజిల్లా కార్యదర్శి జి.రామకృష్ణ తెలిపారు.

వైభవంగా అయ్యప్ప దీపోత్సవం

- విళక్కులో మార్మోగిన అయ్యప్ప శరణ ఘోష

కర్నూలు కల్చరల్: అయ్యప్ప స్వామి దీపోత్సవ వేడుక వైభవంగా జరిగింది. అయ్యప్ప దీప మహోత్సవ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ హైస్కూల్ మైదానంలో 46వ దీపోత్సవం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మహా గణపతి హోమం, లలితా సహస్ర నామ కుంకుమార్చన, పడి పూజ నిర్వహించారు. కేరళకు చెందిన సుమారు 40 మంది స్వాములు ఇక్కడికి వచ్చి అరటి బోదెలతో అయ్యప్ప స్వామి, కరుత్తు, కరుప్పు, వావర్ స్వామి, మాలికా పురోత్తమ్మ ఆలయాలు కట్టారు. చెండ, సింగారి మేళాలతో పూజా, ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు, దీపోత్సవ యాత్రలు అర్ధ రాత్రి వరకు నిర్వహించారు. గురువారం అయ్యప్పన్ విళక్కు, అయ్యప్ప జనన స్తోత్రాలతో జ్యోతులు వెలిగించుట, అయ్యప్ప వావర్ స్వాముల కాగడ హారతి, అయ్యప్ప స్వామి వావర్ స్వాముల యుద్ధం, అగ్ని ప్రవేశం కార్యక్రమాలు తెల్లవారు జాము వరకు జరిగాయి. చంద్రశేఖర్‌రెడ్డి గురుస్వామి మిత్ర బృందంతో భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. దీపోత్సవ కమిటీ సభ్యులు గోపాల్‌రెడ్డి, ప్రదీప్, సరోజమ్మ, విష్ణు రెడ్డి, దివాకర్‌రెడ్డి, రాఘవేంద్రారెడ్డి, రామచంద్రన్, జయశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



స్వామి వార్ల ఉత్సవ మూర్తులను ఊరేగింపుగా తీసుకెళ్తున్న భక్తులు



మునిసిపల్ మైదానంలో ఏర్పాటు చేసిన వివిధ ఆలయాలు



సూర్యనారాయణ స్వామి గుడిలో అయ్యప్ప పడి పూజ



అయ్యప్ప భజన చేస్తున్న భక్తులు



అన్నప్రసాదం స్వీకరిస్తున్న దృశ్యం

భక్తి శ్రద్ధలతో అయ్యప్ప పడి పూజ

నగర శివారులోని సూర్యనారాయణ స్వామి ఆలయంలో బుధవారం అయ్యప్ప స్వామి పడి పూజ అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. నిజామాబాద్ నుంచి శబరిమలకు పాదయాత్రగా వెళుతున్న అయ్యప్ప స్వామి దీక్షాదారులు కర్నూలుకు చేరుకున్నారు. ఈ నేపథ్యంలో ఆలయంలో అయ్యప్ప స్వామికి పంచామృతాభిషేకం, పడిపూజ నిర్వహించారు. అనంతరం భక్తులకు భిక్ష ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయం మేనేజింగ్ ట్రస్టీ శివరామకృష్ణ, సభ్యులు శ్రీనివాసరావు, రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలక్షేత్రంలో అభివృద్ధి పనుల పరిశీలన

శ్రీశైలంటెంపుల్: శ్రీశైలమహాక్షేత్రంలో భక్తుల సౌకర్యార్థం పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా బుధవారం ఆయా పనులకు సంబంధించి పలు ప్రదేశాలను ధర్మకర్తల మండలి చైర్మన్ రెడ్డివారిచక్రపాణిరెడ్డి, ఈఓ డి పెద్దిరాజు పరిశీలించారు. ఇందులో భాగంగా రోడ్లు భవనాల అతిథిగృహ కూడలి, సిద్ధరామప్ప కొలను ప్రాంతం, మల్లికార్జున సదన్ కూడలి తదితర వాటిని సందర్శించారు. వారు మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు రోడ్లు భవనాల శాఖ అతిథిగృహం వద్ద రహదారిని ఇరువైపులా విస్తరణ చేపడుతున్నట్లు తెలిపారు.

ముగిసిన శివసప్తాహ భజనలు

లోకకల్యాణం దేవస్థానం కార్తీకమాసమంతా నిర్వహించిన శివచతుస్సప్తాహ భజనలు బుధవారంతో ముగిశాయి. కార్తీక శుద్ధపాడ్యమి రోజున ప్రారంభం కాగా కార్తీక మాసమంతా నిరంతరాయంగా అఖండ శివపంచాక్షరీ నామభజలనలు చేశారు. పూజా కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్‌రెడ్డివారి చక్రపాణిరెడ్డి, ఈఓ డి.పెద్దిరాజు పాల్గొన్నారు.

కేసీకి నీటి విడుదల నిలిపివేత

గూడూరు: సుంకేసుల రిజర్వాయర్‌కు ఇన్‌ఫ్లో నిలిచిపోవడంతో కేసీ కాల్వకు నీటి విడుదల నిలిపేసినట్లు బుధవారం అధికారులు తెలిపారు. డ్యామ్‌లో 1.94 టీఎంసీల నిల్వ ఉంది.

ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యం

- ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి
- నన్నూరులో ముగిసిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం
- రాగమయూరిలో రూ.1.50 కోట్లతో ఓహెచ్‌ఆర్ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ



ఓహెచ్‌ఆర్ ట్యాంక్ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

ఓర్వకల్లు: ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని నన్నూరు-3వ సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ముగిసింది. సర్పంచ్ బ్రహ్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే కాటసానితో పాటు ఎంపీపీ తిప్పన్న, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడుశ్రీరెడ్డి చెన్నారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ లోటర్‌బాషా హాజరయ్యారు. బైరెడ్డి కాలనీ, రాగమయూరి గ్రీన్ హిల్స్‌లో అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించారు. బైరెడ్డి కాలనీలో మదర్సా నిర్మాణానికి స్థలం కేటాయించాలని ముస్లిం పెద్దలు ఎమ్మెల్యే ను కోరారు. అందుకు అవసరమైన స్థలాన్ని తహసీల్దార్‌తో మాట్లాడి గ్రామ పెద్దల సమక్షంలో అక్కడికక్కడే అనుమతించారు. అనంతరం రాగమయూరిలో రూ.1.50 కోట్లతో మంచినీటి కోసం ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు ప్రభుత్వం నుంచి చేకూరి లబ్ధిని వివరించారు. అదేవిధంగా ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఆయా కుటుంబాలకు ప్రభుత్వం నుంచి వర్తించిన వివరాల బుక్‌లెట్‌లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధి ఏ ప్రభుత్వంలో జరగలేదన్నారు. ప్రజలకు మేలు చేసే ప్రభుత్వాలను అధికారంలోకి తెచ్చుకోవడం మనందరం బాధ్యతగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. మాటలు చెప్పి, మోసం చేసే పార్టీలకు రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శివనాగప్రసాద్, తహసీల్దార్ శివప్రసాద్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు ఫాతిమాబీ, కుసుమలత, సింగిల్ విండో చైర్మన్ దారం రఘురామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చారిత్రక నిర్మాణాలు జ్ఞాన సంపదలు



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీరామకృష్ణ హిమాలయ స్వామి

కర్నూలు(అర్బన్): చారిత్రక నిర్మాణాలు జ్ఞాన సంపదలని శ్రీ రామకృష్ణ హిమాలయ స్వామి అన్నారు. బుధవారం ఇక్కడకు వచ్చిన ఆయన స్థానిక బీసీ భవన్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ జాతి అభివృద్ధికి, మానవ జాతి జ్ఞాన సంపదకు చరిత్ర అధ్యయనం మూలమన్నారు. 12వ శతాబ్దంలోనే కాటమరాజు గోసంరక్షణ, వాటి పునరుత్పత్తికి ఎంతో కృషి చేశారన్నారు. నగర సమీపంలోని గార్గేయపురంను ఆయన రాజధానిగా కొనసాగించారని శాసనాలు, తాళపత్ర గ్రంధాల్లో చెప్పబడిందన్నారు. గార్గేయపురంలో ఉన్న ఆలయం, దానికి సంబంధించిన భూములను అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం, ప్రజలపై ఉందన్నారు. ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా, కాటమరాజు స్ఫూర్తి కేంద్రంగా అభివృద్ధి చేయాలన్నారు. సమావేశంలో టి. శేషఫణి, అయ్యన్నయాదవ్, సింధు నాగేశ్వరరావుయాదవ్, వరుణ్‌కుమార్ యాదవ్, శ్రీనివాసులునాయుడు, వెంకట్రాముడు యాదవ్, అజయ్ యాదవ్, వెంకటేశ్వర్లు యాదవ్ పాల్గొన్నారు.

విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలి



ఏఐఎస్‌ఏ నూతన కమిటీ

కర్నూలు సిటీ: విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని అఖిల భారత విద్యార్థి అసోసియేషన్(ఏఐఎస్‌ఏ) రాష్ట్ర కార్యదర్శి నాగరాజు డిమాండ్ చేశారు. బుధవారం అంబేడ్కర్ భవన్‌లో జరిగిన ఆ సంఘం జిల్లా మహాసభల ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. దేశంలో ఎక్కడా అమలు చేయని నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేయడం ఎందుకని ఆయన ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం విద్యా రంగాన్ని మతోన్మాద కేంద్రాలుగా మార్చుతుందన్నారు. రాష్ట్రంలో విద్యా, వసతి దీవెనలు విడతల వారీగా కాకుండా ఒకే సారి విడుదల చేయాలన్నారు. హాస్టల్స్‌లో చదువుతున్న పేద బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు సన్న బియ్యం సరఫరా చేయాలని, ప్రతిపక్ష నేతగా నిరుద్యోగులకు ఇచ్చిన 2.35 లక్షల ఉద్యోగాల భర్తీ హామీని నిలబెట్టుకోవాలన్నారు. అనంతరం ఆ సంఘం నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా నాగార్జున, రాజు, ఉపాధ్యక్షులుగా పెద్దయ్య, సహాయ కార్యదర్శులుగా రంగస్వామి, పవన్ ఏలియా రాజును ఎన్నుకున్నట్లు మహాసభల పరిశీలకులు అనిల్ వెల్లడించారు.

కొనసాగుతున్న న్యాయవాదుల రిలే దీక్ష



కర్నూలు (లీగల్): ఏపీ భూ హక్కుల చట్టం- 2022 జీఓ 512ను రద్దు చేయాలని కోరుతూ న్యాయవాదులు నగరంలోని శ్రీకృష్ణదేవరాయ విగ్రహం దగ్గర చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 3వ రోజు బుధవారం కొనసాగాయి. ఈ దీక్షకు ఏఐకేఎస్ నాయకులు శ్రీనివాస్, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు. 3వ రోజు దీక్ష శిబిరంలో న్యాయవాదులు బాబు సాహెబ్, ప్రవీణ్, వెంకటస్వామి, మహేష్, అశోక్‌కుమార్, అహ్మద్ బాషా, దీక్షల అధ్యక్షుడు వి.రవికుమార్, రంగారవి, ఓంకార్, జయరాజ్, ఎంఆర్ కృష్ణ పాల్గొన్నారు.

పిల్లలకు సకాలంలో టీకాలు ఇవ్వాలి



టీకా వేస్తున్న డాక్టర్ ప్రవీణ్‌కుమార్

కల్లూరు: ఐదేళ్లలోపు పిల్లలకు, గర్భిణులకు సకాలంలో టీకాలు ఇవ్వాలని జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. బుధవారం కల్లూరు అర్బన్ 28వ వార్డు లక్ష్మీపురం సచివాలయంలో మిషన్ ఇంద్రధనుష్ కార్యక్రమం ద్వారా ఇస్తున్న టీకా కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన టీకాల అవశ్యకతను వివరించారు. ముఖ్యంగా బిడ్డకు, బిడ్డకు మధ్య మూడు సంవత్సరాలు అంతరం పాటించాలన్నారు. ఇది తల్లీబిడ్డల ఆరోగ్యానికి మంచిదన్నారు. పిల్లలకు ఐఎఫ్ఏ, విటమిన్-ఎ సిరఫ్ పంపిణీ చేశారు. హెచ్‌బీఎస్‌సీ, హెచ్‌బీవైసీ రిపోర్టులను ఈ-ఆశా యాప్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో లక్ష్మీపురం యూపీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ జ్యోతి, డీపీఎం ప్రసాద్, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్పొరేట్‌ల కోసమే మోదీ ప్రభుత్వం

కర్నూలు (న్యూటౌన్): దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వం కార్పొరేట్‌ల కోసమే పని చేస్తుందని, నిజాయితీగా తపాలాశాఖ అభివృద్ధికి తోడ్పడుతున్న గ్రామీణ్ డాక్ సేవకుల గురించి ఏనాడూ ఆలోచించలేదని ఆలిండియా గ్రామీణ్ డాక్ సేవక్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు లక్ష్మీకాంత్‌రెడ్డి, సీపీఐ నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఓల్డ్‌సిటీలోని హెడ్ పోస్టాఫీసు ఆవరణలో గ్రామీణ్ డాక్ సేవకుల దేశవ్యాప్త రెండోరోజు బుధవారం కొనసాగిన సమ్మెకు ఎఫ్ఎన్‌పీఓ రాష్ట్ర సహాయ కార్యదర్శి మురళి, సీపీఐ నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి సంపూర్ణ మద్దతు తెలియజేశారు.

మహానందీశ్వరుడికి రూ.59.34 లక్షల ఆదాయం



హుండీ కానుకలు లెక్కిస్తున్న దృశ్యం

మహానంది: మహానందీశ్వరుడికి హుండీ కానుకల లెక్కింపు ద్వారా రూ. 59.34 లక్షలు ఆదాయం సమకూరినట్లు ఈఓ కాపు చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. కామేశ్వరి దేవి, మహానందీశ్వర, కోదండ రామాలయాల్లోని హుండీలలో భక్తులు సమర్పించిన కానుకలను బుధవారం అభిషేక మండపంలో లెక్కించగా రూ.58,35,572 వచ్చిందన్నారు. వీటితో పాటు అన్నదాన విభాగం ద్వారా రూ.69,050, గోసంరక్షణ విభాగం ద్వారారూ.29,501 కలిసి మొత్తం రూ.59,34,123 వచ్చిందని ఈఓ తెలిపారు. కార్యక్రమంలో ధర్మకర్త గంగిశెట్టి మల్లికార్జునరావు, ఇన్‌స్పెక్టర్ శశికుమార్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'జమిలి' లఘు చిత్రం పోస్టర్ ఆవిష్కరణ



కర్నూలు కల్చరల్ : నగరానికి చెందిన వేగా ఫౌండేషన్ అధ్యక్షుడు బోరెల్లి వెంకటరాముడు నిర్మించి నటించిన 'జమిలి' లఘు చిత్రం పోస్టర్‌ను పారిశ్రామికవేత్త టీజీ భరత్ ఆవిష్కరించారు. బుధవారం స్థానిక మౌర్యా ఇన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సమాజం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ఇతి వృత్తంగా తీసుకుని యువతరం రూపొందిస్తున్న లఘు చిత్రాల ద్వారా ప్రజల్లో మార్పు వస్తుందన్నారు. రోజురోజుకూ పెరుగుతున్న లఘు చిత్రాల నిర్మాణం రాబోయే కాలంలో చలన చిత్ర పరిశ్రమకు పోటీగా తయారవుతుందన్నారు. బోరెల్లి వెంకటరాముడు మాట్లాడుతూ యువత రాజకీయాల్లోకి రావడం వల్ల జరిగే పరిణామాలను ప్రధాన అంశంగా తీసుకుని జమిలి లఘు చిత్రాన్ని నిర్మించామన్నారు. త్వరలో ఓటీటీ ద్వారా విడుదల చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో లఘు చిత్ర యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

మాస్టర్ అథ్లెటిక్‌లో కేవీఆర్ లెక్చరర్ ప్రతిభ



కర్నూలు సిటీ: కేవీఆర్ మహిళా డిగ్రీ కాలేజీలో గణితం అధ్యాపకురాలుగా పని చేస్తున్న ఏబీఎల్ పావని ఇటీవల తిరుపతిలో నిర్వహించిన మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో పాల్గొని మూడు పతకాలు సాధించారు. ఈ నెల 8 నుంచి 10వ తేది వరకు జరిగిన ఏపీ మాస్టర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీల్లో ఆమె పాల్గొన్నారు. 35 ఏళ్ల విభాగంలో 5 కి.మీ నడక, జావెలిన్, డిస్క్ త్రోలో పాల్గొని ప్రతిభ చూపడంతో కాంస్య పతకాలు దక్కినట్లు ఆమె బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ డా.బి. దేవికా రాణి, అధ్యాపకులు ఆమెను ప్రత్యేకంగా అభినందించారు.

కర్నూలు జట్టు గెలుపు



గెలుపొందిన కర్నూలు జిల్లా జట్టు

నంద్యాల(న్యూటౌన్): నంద్యాల పట్టణంలోని ఎస్‌డీఆర్ పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి అండర్-14 క్రికెట్ పోటీలు బుధవారం హోరాహోరీగా సాగాయి. ఎస్‌జీఎఫ్ సెక్రటరీ శివకుమార్ మాట్లాడుతూ అండర్-14 క్రికెట్ కర్నూలు జిల్లా జట్టు లీగ్ మ్యాచ్‌లో వెస్ట్ గోదావరి జిల్లా జట్టుతో తలపడిందన్నారు. కర్నూలు జట్టు 153 పరుగులు చేయగా, వెస్ట్ గోదావరి జట్టు 54 రన్స్ మాత్రమే చేయగలిగింది. దీంతో 99 పరుగుల తేడాతో కర్నూలు జట్టు విజయం సాధించిందని తెలిపారు. విజయం సాధించిన ఉమ్మడి జిల్లా జట్టును ఎస్‌డీఆర్ పాఠశాల చైర్మన్ కొండారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం కార్యదర్శి బత్తులరవికుమార్, తదితరులు అభినందించారు.

పెండింగ్ ఫైళ్లను త్వరగా పూర్తి చేయండి

కర్నూలు(సెంట్రల్): కలెక్టరేట్‌కు వచ్చే వివిధ రకాల పెండింగ్ ఫైళ్లను త్వరగా పరిశీలించి పూర్తి చేయాలని డీఆర్వో కె.మధుసూదన్‌రావు అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం ఆయన కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో కలెక్టరేట్ ఉద్యోగులతో సమావేశమయ్యారు. అయన మాట్లాడుతూ..వచ్చిన ఫైళ్లను వెంటనే కలెక్టర్, జేసీలకు పంపాలన్నారు.ఏ ఒక్కరూ నెలల తరబడి దగ్గర ఉంచుకోవద్దని సూచించారు.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE: KURNOOL

E.P. No. 74/2020 in O.S. No. 149/2018

PS.Jakriah Ali Khan s/o late Yusuf Khan ..DHr

-Vs-

1. Sk. Fathima w/o Gouse Miah,
2) Sk. Shabbir s/o Gouse Miah,
3) Sk. Noorjahan D/o Gouse Miah,
4) Sk. Shajahan D/o Gouse Miah,
5) Sk. Zeenath D/o Gouse Miah,
6) Sk. Khaja S/o Gouse Miah,
7) Sk. Parveen D/o Gouse Miah ..JDrs

PUBLICATION

Where as the DHr filed the above E.P against the above JDrs seeking brought for sale the E.P. Schedule Property, and the above E.P. is posted to 03-01-2024 at 10.30 A.M. to sell the E.P. schedule Property in public auction in open court and the matter is posted for hearing on 10-01-2024 at 10.30 A.M.

SCHEDULE:- Kurnool Division, Kurnool Sub Division, Kurnool Municipal corporation, 44th, Ward, Roja Line, in Sy. No. 17/1, in H.No.44/71-9.

Boundaries:- East : Rastha, West : Rastha, North : Rasool Bi & Others House, South : Shamshad Bi House.

Market Value: Rs. 12,09,750/-
Ameen Value: Rs. 8,00,000/-
DHr Value: Rs. 7,00,000/-

K. Uma Hanumantha Rao,
Advocate, Kurnool, CELL: 94402 44246

జగనన్న పాలనలో పేదలకు మేలు



స్థానికులతో కలిసి జెండావిష్కరణ చేస్తున్న కేదార్‌నాథ్

కర్నూలు(రాజ్‌విహార్): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వివిధ సంక్షేమ పథకాల ద్వారా పేదల కష్టాలను తొలగించి వారికి మేలు చేశారని వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నగర క్లస్టర్-2 అధ్యక్షుడు కేదార్ నాథ్ అన్నారు. బుధవారం స్థానిక 23వ వార్డులో జగనన్నే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పార్టీ అధినేత పార్టీ పెట్టినప్పటి నుంచి ప్రజల్లో తిరిగి అన్ని వర్గాల ప్రజల కష్టాలు తెలుసుకున్నారని చెప్పారు. అందుకు సంక్షేమ పథకాలు తెచ్చి మేలు చేశారన్నారు. ఇలాంటి నాయకులు మళ్లీ రావాల్సిన అవసరం ఉందని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పార్టీ మైనారిటీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఆసీఫ్, నాయకులు సూరీడు, షౌకత్ అలీ, ఏసన్న, సుచిత, మద్దిలేటి పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి పెద్దపీట



27వ వార్డులో సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరిస్తున్న దృశ్యం

కల్లూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేశారని కల్లూరు అర్బన్ జేసీఎస్ కన్వీనర్ ఇన్‌చార్జ్ గోవర్ధన్‌రెడ్డి, కల్లూరు అర్బన్ క్లస్టర్-1 అధ్యక్షుడు భీమా శంకర్ రెడ్డి అన్నారు. బుధవారం కల్లూరు అర్బన్ 27వ వార్డులో 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. నాయకులు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రతి గడపకు లబ్ధి చేకూరిందన్నారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకుందామన్నారు. కార్యక్రమంలో నాయకులు సాయి, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

